HYPERSOFT
TECHNOLOGIES LIMITED
CIN-L29309TG1983PLC003912

Date: 03rd September 2024

To
The Secretary
BSE Limited P J Towers,
Dalal Street Mumbai - 400 001
Fax No's: 022 22722037
Email: corp.relations@bseindia.com

Dear Sir,

Sub: Paper Advertisement of 41st Annual General Meeting under Regulation 47 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015

Ref: Serip Code: 539724

With reference to the captioned subject, we would like to inform you that, in accordance with Regulation 47 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015, the Company has published advertisement in Business Standard (English) and Prabhata Velugu (Telugu) published on 03rd September, 2024 regarding the notice of 41st Annual General Meeting of the Company and e-voting information.

This is for your information and records.

Thanking you,

Yours faithfully,

**For HYPERSOFT TECHNOLOGIES LIMITED**

FEROZ RUSSI BHOTE
Digitally signed by FEROZ RUSSI BHOTE
Date: 2024.09.03 17:43:43 +05'30'

**Feroz Russi Bhote**
**Managing Director**
**DIN: 00156590**

encl: As above

Head Office: 28 Goyal Society, Moti Valley, Tirmulgherry, Secunderabad – 500015, Telangana, India.
Phones: +91-40-2774 4413, 2774 4754. E mail: info@hypersoftindia.com
Website: www.hypersoftindia.com

≡ క్విక్ బైట్స్

## ఎఫ్‌టీఎల్‌కు చేరువలో జంట జలాశయాలు



**హైదరాబాద్ సిటీ, వెలుగు:** జంట జలాశయాలైన ఉస్మాన్‌సాగర్, హిమాయత్ సాగర్‌కు వరద పోటెత్తుతోంది. ఉస్మాన్‌సాగర్‌కెపాసిటీ 1,790 అడుగులు(3.900 టీఎంసీలు) కాగా సోమవారం సాయంత్రానికి 1,784 అడుగుల మేర నీరు చేరింది. ఇన్‌ఫ్లో 3వేల క్యూసెక్కులుగా కొనసాగుతోంది. అలాగే హిమాయత్‌సాగర్ పూర్తిస్థాయి నీటి మట్టం 1,763.500 అడుగులు(2.900 టీఎంసీలు) కాగా సోమవారం సాయంత్రానికి 1,759.250 అడుగులకు నీరు చేరింది. ఇన్‌ఫ్లో 1,500 క్యూసెక్కులుగా కొనసాగుతోంది. మంగళవారం సాయంత్రానికి రెండు జలాశయాలు పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరుకునే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. రెండు లేదా మూడు గేట్లను తెరిచి నీటిని మూసీలోకి విడుదల చేసేందుకు అధికారులు సిద్ధంగా చేశారు. భారీ వర్షాల నేపథ్యంలో ఉస్మాన్ సాగర్ జలాశయాన్ని వాటర్ బోర్డు ఈడీ మయాంక్ మిట్టల్ సోమవారం సందర్శించారు. అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. రంగారెడ్డి కలెక్టర్ శశాంక, వాటర్‌బోర్డు సీజీఎం రవీందర్ రెడ్డి, జీఎం డేవిడ్ రాజ్, రెవెన్యూ, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.



### లక్నాపూర్ ప్రాజెక్ట్ అలుగు పారుతోంది!

భారీ వర్షాలకు వికారాబాద్ జిల్లాలోని లక్నాపూర్ ప్రాజెక్ట్ నిండింది. ఆదివారం అర్ధరాత్రి నుంచి అలుగు పారుతోంది. విషయం తెలుసుకున్న చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సోమవారం వందల సంఖ్యలో తరలివచ్చారు. సందర్శకుల తాకిడి పెరగడంతో పోలీసులు బందోబస్త్‌ఏర్పాటు చేశారు. – వెలుగు, పరిగి

## 32 చెరువులు ఫుల్

హైదరాబాద్, వెలుగు: భారీ వర్షాలకు గ్రేటర్ పరిధిలోని చెరువులు నిండాయి. మొత్తం 185 చెరువులు ఉండగా, దాదాపు అన్నింటికీ వరదనీరు వచ్చి చేరుతోంది. ఇందులో 32 చెరువులు ఎఫ్టీఎల్‌ని మించిపోయాయి. జీహెచ్ఎంసీ లేక్స్ విభాగం అధికారులు ఎప్పటికప్పుడు వాటర్‌లెవల్స్‌ను పరిశీలిస్తున్నారు. అవసరమైతే నీటిని బయటకు పంపేందుకు ఏర్పాట్లు చేశారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అలెర్ట్ చేస్తున్నారు. డీఆర్ఎఫ్, మాన్సూన్ టీమ్స్ ఆయా ప్రాంతాల్లో పర్యటించి, చెరువులు ఫుల్ అయ్యాయని మైక్ ద్వారా అనౌన్స్‌మెంట్ ఇస్తున్నారు. శేరిలింగంపల్లిలో 9, కుత్బుల్లాపూర్‌లో 5, కూకట్ పల్లిలో 5, ఉప్పల్ లో 3, షేక్ పేటలో 3, బాలానగర్, మణికొండ, ఖైరతాబాద్, అల్వాల్, బహదూర్ పురా, గోల్కొండ, ఆర్సీపురం ప్రాంతాల్లో ఒక్కో చెరువు ఎఫ్టీఎల్‌ను మించాయి.



## హుస్సేన్ సాగర్‌కు కొనసాగుతున్న వరద

**హైదరాబాద్ సిటీ, వెలుగు:** హుస్సేన్ సాగర్‌కు వరద కొనసాగుతోంది. అధికారులు వచ్చిన నీటిని వచ్చినట్లుగా కిందికి పంపిస్తున్నారు. జీహెచ్ఎంసీ లేక్స్ విభాగం అధికారులు వరద ప్రవాహాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారు. హుస్సేన్ సాగర్ ఫుల్‌ట్యాంక్ లెవల్ 513.41 మీటర్లు కాగా, సోమవారం సాయంత్రానికి 513.71 మీటర్లకు చేరింది. ప్రస్తుతం ఇన్‌ఫ్లో 2,811 క్యూసెక్కులుగా ఉంది. అవుట్‌ఫ్లో 2,255 క్యూసెక్కులుగా కొనసాగుతుంది.



షేక్‌పేట ఫ్లైఓవర్ డౌన్‌లో రోడ్డుపై గుంతలు



సంతోష్‌నగర్‌లో గుంతలు

# వానలకు రోడ్లు మటాష్

- సిటీలో 10 వేల చోట్ల పాట్ హోల్స్?
- ఇంకా ఎక్కువే ఉండే అవకాశం
- మెయిన్, ఇంటర్నల్ రోడ్లపైనా గుంతలు
- వర్షా లు తగ్గాక రిపేర్లు

**హైదరాబాద్ సిటీ, వెలుగు :**

వర్షాలు మహానగరంలో రోడ్లను దెబ్బతీశాయి. రెండు రోజుల పాటు ఆగకుండా కురిసిన వర్షానికి రహదారులన్నీ ధ్వంసమయ్యాయి. జీహెచ్ఎంసీ పరిధిలో 9013 కిలోమీటర్ల రోడ్లుండగా, 2,846 కిలోమీటర్ల బీటీ రోడ్లు, 6167 కిలోమీటర్ల ఇంటర్నల్‌సీసీ రోడ్లున్నాయి. వీటిపై సుమారు 10 వేల పాట్ హోల్స్‌ఏర్పడినట్టు అధికారులు అంచనా వేస్తున్నారు. వర్షం మొత్తం తగ్గాక ఈ సంఖ్య డబుల్ అయ్యే అవకాశం కనిపిస్తోంది. మెయిన్‌రోడ్లతో పాటు ఇంటర్నల్ రోడ్లు కూడా ప్రయాణించడానికి వీలులేకుండా తయారయ్యాయి. నాగోల్ నుంచి బండ్లగూడ వెళ్లే దారిలో, రేతిబౌలి మెయిన్‌రోడ్డుపై ఎక్కడ చూసినా గుంతలే కనిపిస్తున్నాయి. టోలిచౌకీలో ఇంటర్నల్‌రోడ్లన్నీ డ్యామేజ్ అయ్యాయి. షేక్ పేట్ ఫ్లైఓవర్ సమీపంలో పూర్తిగా గుంతలు ఏర్పడ్డాయి. విజయ్ నగర్ కాలనీ, రెడ్ హిల్స్, కూకట్ పల్లి, బాలానగర్, జీడిమెట్ల ఇలా అన్ని ప్రాంతాల్లో పాట్ హోల్స్ కనిపిస్తున్నాయి. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పూర్తిగా తగ్గాక రిపేర్లు చేస్తామని అధికారులు అంటున్నారు.

**అంతర్గత రోడ్లూ ముఖ్యమే..**

సిటీలో రోజురోజుకూ ట్రాఫిక్ పెరుగుతుండటంలో చాలామంది ఇంటర్నల్‌రోడ్లను ఎంచుకుంటున్నారు. దీంతో అంతర్గత రోడ్లపై చాలా వరకు లోడ్ పెరిగింది. మెయిన్‌రోడ్లపై రద్దీ తగ్గించడానికి ట్రాఫిక్‌పోలీసులు గతేడాది నుంచి అంతర్గత రోడ్లు వాడాలంటూ సూచిస్తున్నారు. దీంతో ఉదయం, సాయంత్రం వేళల్లో కొంతవరకు ట్రాఫిక్ ఇబ్బందులు తగ్గాయి. టోలీచౌకి, ఎల్బీనగర్, కూకట్ పల్లి, సికింద్రాబాద్, దిల్ సుఖ్ నగర్, మెహిదీపట్నం లాంటి రద్దీ ప్రాంతాల్లో ఈ ఇంటర్నల్‌రోడ్లు చాలా వరకు ఉపయోగపడుతున్నాయి. అయితే ఇవి డ్యామేజీ అవుతున్నా రిపేర్లు చేయించకపోవడంతో వాహనదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

## 264 చెట్లు కూలినయ్.. 412 స్తంభాలు విరిగినయ్

- ఆది, సోమవారాల్లో బల్దియా, హైడ్రాకు 397 ఫిర్యాదులు
- 370 పరిష్కరించిన అధికారులు



వరుసగా కురుస్తున్న వర్షాలతో జీహెచ్ఎంసీ, హైడ్రా ఏర్పాటు చేసిన హెల్ప్‌లైన్‌నంబర్లకు ఆది, సోమవారాల్లో 397 ఫిర్యాదులు రాగా 370కిపైగా కంప్లయింట్స్‌ను హైడ్రాతో కలిసి పరిష్కరించారు. ఇందులో 264 ఫిర్యాదులు చెట్లు కూలాయని, 412 కరెంట్‌స్తంభాలు విరిగిపడ్డాయని, విద్యుత్ స్తంభాలు మీద పడి 10 వాహనాలు ధ్వంసమయ్యాయని, 4 కాంపౌండ్ వాల్స్ కూలాయని వచ్చాయి. ఆదివారం హైడ్రా డీఆర్ఎఫ్ టీమ్స్ కి 139 కంప్లయింట్స్‌రాగా 10 మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయి. సోమవారం మరో 52 ఫిర్యాదులు రాగా ఒకటి పెండింగ్‌లో ఉంది. జీహెచ్ఎంసీ కంట్రోల్ రూమ్ కు శనివారం సాయంత్రం నుంచి ఆదివారం వరకు 131 ఫిర్యాదులు రాగా 6 పెండింగ్‌లో ఉన్నాయి. సోమవారం 75 రాగా 4 పెండింగ్‌లో ఉన్నాయి. 15 ప్రాంతాల్లో వైర్లు తెగిపోవడంతో గంటల తరబడి విద్యుత్ కు అంతరాయం ఏర్పడింది. విద్యుత్ సమస్యలకు సంబంధించి విద్యుత్ శాఖ(మెట్రో జోన్) కు 150 ఫిర్యాదులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. జీహెచ్ఎంసీ, డీఆర్ఎఫ్ టీమ్స్ తో కలిసి విద్యుత్ సిబ్బంది సమస్యలను పరిష్కరించారు. ఇంకొన్ని ప్రాంతాల్లో పనులు కొనసాగుతున్నాయి.

**అత్యవసరమైతే కాల్ చేయండి ..**

ఏదైనా అత్యవసరమైతే జీహెచ్ఎంసీ కంట్రోల్ రూమ్ నంబర్ 040- 21111111 కు గాని , మై జీహెచ్ఎంసీ యాప్ కు ఆన్ లైన్ ద్వారా గానీ, డీఆర్ ఎఫ్(హైడ్రా) ఫోన్ నంబర్ 9000113667 లో సంప్రదించవచ్చన్నారు. అలాగే సోమవారం జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీసులోని కంట్రోల్ రూమ్ ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఆమె మాట్లాడుతూ 141 లొకేషన్లలో 242 ఎమర్జెన్సీ టీమ్స్,157 మొబైల్ టీమ్స్, 30 డీఆర్ఎఫ్ బృందాలు పనిచేస్తున్నాయన్నారు. హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ లో ఏడు ఎమర్జెన్సీ టీమ్ లను, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ల పరిధిలో నాలుగు చొప్పున అదనపు ఎమర్జెన్సీ టీంలను కేటాయించినట్లు తెలిపారు. జీహెచ్ఎంసీ కంట్రోల్ రూమ్ లో 12 మంది, డీఆర్ఎఫ్ కంట్రోల్ రూమ్ లో 10 మంది 24 గంటలపాటు పనిచేస్తున్నారన్నారు.





### నగరంలో మూడోరోజూ ముసురు

నగరంలో మూడోరోజూ ముసురు కురిసింది. అయితే గడిచిన రెండు రోజులతో పోలిస్తే సోమవారం కాస్త గ్యాప్ ఇచ్చింది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ముసురు లేదు. మధ్యాహ్నం తర్వాత అక్కడక్కడా ముసురు పడింది. సోమవారం ఉప్పల్ లో అత్యధికంగా 1.33 సెంటిమీటర్లు కురవగా, కుత్బుల్లాపూర్ లో 8 మిల్లీమీటర్లు కూకట్ పల్లిలో 5.3 మిల్లీమీటర్లు కురిసింది. నగరానికి సంబంధించి వాతావరణశాఖ పెద్దగా హెచ్చరికలు జారీ చేయనప్పటికీ... మరో రెండు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తారు వానలు పడతాయని తెలిపింది.

IN THE COURT OF HON'BLE
XX JUNIOR CIVIL JUDGE,
CITY CIVIL COURT, AT: HYDERABAD
O.S.NO. 4136 OF 2024
Between:-
GADDAM NARSING RAO & OTHERS ...Petitioners
And
The Ld. Tahsildar/Mandal Revenue, Nampally, Hyderabad
All concerned ....Respondents
To
All concerned
Please take Notice that the above named Petitioner filed the above petition against the Respondents stating that the petitioner are the legal heir of Late GADDAM VENKAT SWAMY S/o GADDAM CHINNA BALAIAH who died interstate on 04.09.1998 and are praying to the Hon'ble court for grant of legal Heirs Certificate in respect of amounts which is lying with the Respondent No.1, the above O.S stands Posted on 30th September 2024 at 10:30 A.M. before the Hon'ble Court for Your appearance, therefore, you are hereby informed to file your objection, if any, either in person or through your Counsel duly instructed, otherwise the above matters will be decided according to law.
//BY ORDER OF THE HON'BLE COURT//
MOHAMMED MUDASSIR QURESHI
Advocates And Associates
#3-74/4/14, Metro City 4, Balapur
Kothapet, R.R Dist,
Ph.No: +91- 8519918055

IN THE COURT OF THE HON'BLE
XIX JUNIOR CIVIL JUDGE,
CITY CIVIL COURT: AT HYDERABAD
O.S.NO. 3891 OF 2024
Between:-
1.Sri Grandhi Tanooj Kumar S/o Late Grandhi Krishna Rao, age about 53 years, Occ: Bank Employee, R/o 2-2-647/77/G/26/26/1, Palanati Sri Nilayam, SBI Officers Colony, DD Colony, Bagh Amberpet, Hyderabad, TS-500013
2. Smt. Chinni Padmaja Ramana W/o Chinni Venkata Ramana, D/o Late Grandhi Krishna Rao, Aged about 54 years, Occ: House Wife, R/o F-16, C-3, Punjabi Bagh, Bhopal, Madhya Pradesh-462023. Temporarily came down to Hyderabad ...PLAINTIFFS
AND
1.The Mandal Revenue Officer, Amberpet Mandal, Amberpet, Hyderabad-500013
2.All concerned .....DEFENDANTS
It is hereby informed that the Plaintiffs above named have filed the above suit seeking to pass a decree and judgement by declaring the plaintiff Nos. 1 & 2 i.e. Sri Grandhi Tanooj Kumar & Smt. Chinni Padmaja Ramana are the legal heirs of Late Sri Grandhi Krishna Rao and Late Smt.Grandhi Himavathi. The above suit is posted to Date: 17-09-2024. If any person or persons are having any objection/s or claims may kindly appear before the said Hon'ble Court on the said date at 10.30 a.m. with all relevant documentary evidence. In default, the Hon'ble Court will hear the matter and pass appropriate orders.
(BY ORDER OF THE COURT)
N.AMARNATH
Advocate
H.No.1-8-307, Near Water Tank,
Baghlingampally, Chikkadpally
Hyderabad-20.Ph.No.9849020247
COUNSEL FOR THE PLAINTIFFS

## తాగునీటి సరఫరాలో జాగ్రత్తలు వహించాలి

- మున్సిపల్ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిశోర్

**హైదరాబాద్‌సిటీ, వెలుగు:** తాగునీటి సరఫరాలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, వాటర్‌లాగింగ్‌పాయింట్లపై ఫోకస్‌పెట్టాలని మున్సిపల్‌ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం.దానకిశోర్ అధికారులను ఆదేశించారు. వర్షాల నేపథ్యంలో సోమవారం వాటర్‌బోర్డు ఎండీ అశోక్ రెడ్డి, ఈడీ మయాంక్ మిట్టల్, ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. సీవేజ్ మేనేజ్‌మెంట్, తాగునీటి సరఫరాలో ఎదురయ్యే సమస్యలను దూరం చేసేందుకు జీఎం, డీజీఎం, మేనేజర్లు, ఇతర సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటించాలని చెప్పారు. తాగునీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు వహించాలని చెప్పారు.

## 317 జీఓ బాధితులకు త్వరలో తీపి కబురు

- ఎమ్మెల్సీ కోదండరాం

**ముషీరాబాద్, వెలుగు:** ఉద్యోగులకు స్థానికత చాలా కీలకమని, గత ప్రభుత్వం ఈ విషయాన్ని పూర్తిగా విస్మరించిందని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం విమర్శించారు. 317 జీఓతో స్థానికత కోల్పోయిన 31 డిపార్ట్‌మెంట్ల ఉద్యోగులు, టీచర్లు సోమవారం సిటీలోని జిల్లా పరిషత్ హాల్ లో నాగేశ్వరరావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్సీ కోదండరాంను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం 317 జీఓపై దృష్టి పెట్టిందన్నారు. 317 జీఓ బాధితులకు అతి త్వరలోనే తీపి కబురు వస్తుందని హామీ ఇచ్చారు. ప్రభుత్వానికి తగిన సూచనలు, సలహాలు చేసి సంపూర్ణ న్యాయం చేస్తానని భరోసా కల్పించారు. అలాగే ఈ నెల 4న త్యాగరాయ గాన సభలో కోదండరాంకు ఆత్మీయ పౌర సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని గ్రేటర్ హైదరాబాద్ తెలంగాణ జన సమితి అధ్యక్షులు నరసయ్య వెల్లడించారు. సోమవారం ఆర్టీసీ క్రాస్ రోడ్ లోని ఓ హోటల్లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కోదండరాంకు సన్మానం చేస్తే తెలంగాణ సమాజానికి సన్మానం చేసినట్లుగా భావిస్తున్నామని తెలిపారు. ఈ సన్మానం సందర్భంగా లోయర్ ట్యాంక్ బండ్ కట్ట మైసమ్మ దేవాలయం నుంచి ఇందిరా పార్క్ భీమా మైదానం అశోక్ నగర్ గాంధీ నగర్ ఆర్టీసీ క్రాస్ రోడ్ మీదుగా భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.



# 17న గణేశ్ శోభాయాత్ర

## చెరువులు, బేబీ పాండ్స్ సహా 100 చోట్ల ఏర్పాట్లు

- నిమజ్జనం రోజు నిరంతరాయంగా మెట్రో, ఎంఎంటీఎస్, ఆర్టీసీ సేవలు
- ఈసారి గ్రేటర్ వ్యాప్తంగా 1.40 లక్షల గణేశ్ మండపాలు
- అన్ని మండపాలకు ఫ్రీ కరెంట్
- పోలీస్ పర్మిషన్ కోసం ఆన్‌లైన్‌లో నమోదు చేస్కుంటే చాలు
- భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి వెల్లడి



సమావేశంలో పాల్గొన్న భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి సభ్యులు

**ఖైరతాబాద్, వెలుగు:** గణేశ్ ఉత్సవాలకు రాష్ట్ర ప్రభుత్వం అన్నిరకాల ఏర్పాట్లు చేస్తోందని భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి అధ్యక్షుడు జి.రాఘవరెడ్డి, కార్యదర్శి డాక్టర్‌శశిధర్‌తెలిపారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సోమవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈ నెల 7న గణేశ్ ఉత్సవాలు ప్రారంభమవుతాయని చెప్పారు. మండపాల నిర్వాహకులు పోలీసులకు ఇన్ఫర్మేషన్‌ఇస్తే చాలని, అనుమతి కోసం ఆన్‌లైన్ లో నమోదు చేసుకోవాలని సూచించారు. ఏర్పాట్లపై సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికే అన్ని విభాగాల అధికారులు, ఉత్సవ కమిటీలతో సమావేశం నిర్వహించారని చెప్పారు. గతేడాది సిటీలో 1.20 లక్షల విగ్రహాలు పెట్టారని, ఈసారి ఆ సంఖ్య 1.40 లక్షలకు చేరనుందన్నారు. ఉత్సవాల నిర్వహణకు స్పెషల్ బడ్జెట్‌కేటాయించాలని సీఎంను కోరినట్లు తెలిపారు. భాగ్యనగర్‌గణేశ్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఇప్పటి వరకు 44 సామూహిక నిమజ్జనాలు నిర్వహించామని, ఈసారి జరిగేది 45వ సామూహిక నిమజ్జనమని స్పష్టం చేశారు. హుస్సేన్‌సాగర్‌సహా మొత్తం 100 చోట్ల వినాయక నిమజ్జనాలు జరుగుతాయని వెల్లడించారు. 17న గణేశ్ శోభాయాత్ర సందర్భంగా మెట్రో, ఎంఎంటీఎస్‌రైళ్లు, ఆర్టీసీ బస్సులు నిరంతరాయంగా నడుస్తాయని, భక్తులు వినియోగించుకోవాలని తెలిపారు. నిమజ్జనం సజావుగా సాగేందుకు 253 యాక్షన్ టీమ్స్, 10,500 శానిటేషన్ వర్కర్లు, 2 వేల మంది స్వీపింగ్ స్టాఫ్, 30 స్వీపింగ్ మెషీన్లు, 100 మినీ టిప్పర్లు, 20 జేసీబీలు, 200 మొబైల్ టాయిలెట్లు, గజఈతగాళ్లు, బోట్లు, డీఆర్ఎఫ్ టీమ్స్ ఉంటాయని వెల్లడించారు. అన్ని ఆర్టీఏ ఆఫీసుల పరిధిలో 16న వాహనాలు అందుబాటులో ఉంటాయన్నారు. సమావేశంలో ఉత్సవ సమితి సెక్రటరీ మహేందర్, సలహాదారు కిరోడీమల్‌పాల్గొన్నారు.

## బ్యాడ్మింటన్ అసోసియేషన్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడిగా ఉప్పల శ్రీనివాస్‌గుప్తా



**ఎల్బీనగర్, వెలుగు:** మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ ఉప్పల శ్రీనివాస్ గుప్తాను నియమించినట్లు స్టేట్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపింది. పునటి శ్రీకాంత్, నరేందర్ స్వామిని వైస్ ప్రెసిడెంట్, ప్రధాన కార్యదర్శిగా ప్రభాకర్ భాస్కర్‌ను, జాయింట్ సెక్రటరీలుగా పిల్లలమర్రి రమేశ్, నాగరాజు, కోశాధికారిగా హర్షయాదవ్ ను నియమించింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ.. తనకు ఈ అవకాశం కల్పించిన తెలంగాణ బ్యాడ్మింటన్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుల్లెల గోపీచంద్ కు, బ్యాడ్మింటన్ అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## గచ్చిబౌలి స్టేడియం చుట్టూ మూడ్రోజులు ట్రాఫిక్ ఆంక్షలు




**గచ్చిబౌలి, వెలుగు:** గచ్చిబౌలి జీఎంసీ బాలయోగి స్టేడియంలో ఈ నెల 3, 6, 9 తేదీల్లో ఇంటర్నేషనల్ ఫుడ్‌బాల్ మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈ మ్యాచ్ లలో ఇండియా, సిరియా, మారిషస్‌దేశాలు తలపడనున్నాయి. ఈ నేపథ్యంలో స్టేడియం పరిసర ప్రాంతాల్లో పోలీసులు ట్రాఫిక్‌ఆంక్షలు విధించారు. 3, 6, 9 తేదీల్లో సాయంత్రం 4 నుంచి రాత్రి 10 గంటల వరకు ట్రాఫిక్ డైవర్షన్‌ఉంటుందని సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్‌సీపీ జోయల్‌డేవిస్ ఉత్తర్వులు జారీ చేశారు. గచ్చిబౌలి జంక్షన్‌నుంచి లింగంపల్లి వైపు వెళ్లే వెహికల్స్‌జీపీఆర్ఏ క్వార్టర్స్, గోపిచంద్ అకాడమీ, విప్రో జంక్షన్, గోపన్‌పల్లి, నల్లగండ్ల ఫ్లైఓవర్ మీదుగా మళ్లిస్తారు. లింగంపల్లి నుంచి గచ్చిబౌలి జంక్షన్ వైపు వచ్చే వాహనాలు హెచ్‌సీయూ డిపో, మజీద్ బండ, బొటానికల్‌గార్డన్ సిగ్నల్ మీదుగా వెళ్లాల్సి ఉంటుంది. వీటితోపాటు విప్రో జంక్షన్‌నుంచి ఐఐఐటీ జంక్షన్‌రూట్‌లో కూడా ట్రాఫిక్‌డైవర్షన్ అమలులో ఉంటుందని ట్రాఫిక్ జాయింట్ సీపీ తెలిపారు. ఐటీ ఉద్యోగులు, క్యాబ్‌డ్రైవర్లు, ఇతర వాహనదారులు పోలీసులకు సహరించాలని కోరారు.

## 33 ప్రాంతాల్లో లక్ష మట్టి విగ్రహాలు పంపిణీ

**హైదరాబాద్ సిటీ, వెలుగు:** గ్రేటర్ పరిధిలో లక్ష మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేయనున్నట్టు హెచ్ఎండీఏ అధికారులు తెలిపారు. సిటీలోని 33 ప్రాంతాల్లో మట్టి వినాయకుల పంపిణీ ఉంటుందన్నారు. అలాగే చైతన్య మహిళా మండలి, ఎంసీహెచ్ ఆర్డీ, టెలికాం ఉమెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్, సంస్కృతి టౌన్‌షిప్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, హెచ్ జీసీఎల్ ఆఫీస్‌వద్ద మొబైల్ వెహికల్ డిస్ట్రిబ్యూషన్ ఉంటుందని అధికారులు వెల్లడించారు.

HYPERSOFT TECHNOLOGIES LTD.
CIN: L29309TG1983PLC003912
Website: www.hypersoftindia.com
Email: info@hypersoftindia.com
Regd. Office: Plot No.28, Goyal Society Moti Valley, Trimulgherry Sec'bad - 15. TG. INDIA
Ph: 040-27744413 040-27744754
NOTICE OF 41st ANNUAL GENERAL MEETING
NOTICE is hereby given to the Members of M/s Hypersoft Technologies Limited that the 41st Annual General Meeting (AGM) of the Company will be held on Friday, the 27th Day of September, 2024 at 03.00 P.M. IST through Video Conferencing (VC) or Other Audio Visual Means (OAVM) to transact the business as set out in the Notice of AGM which is being circulated to the members of the Company.
Pursuant to General Circular Nos. 14/2020 dated April 8, 2020, 17/2020 dated April 13, 2020, 20/2020 dated May 5, 2022, 09/2023 dated September 25, 2023, and other circulars issued by the Ministry of Corporate Affairs ('MCA') and the Securities and Exchange Board of India ('SEBI') Circular Nos. SEBI/HO/CFD/CMD1/CIR/P/2020/79 dated May 12, 2020 and SEBI/HO/CFD/ CFD-PoD-2/P/CIR/2023/167 dated October 7, 2023, respectively (collectively referred to as 'Circulars'), companies are permitted to hold the AGM through VC/OAVM, without the physical presence of the members at a common venue. Accordingly, the 41st AGM of the Company will be convened through VC/OAVM in compliance with the provisions of the Companies Act, 2013 and Rules made there under, Listing Regulations read with the aforesaid Circulars. The deemed venue for the 41st AGM shall be the registered office of the Company i.e., Plot No. 28, Goyal Society, Moti Valley, Tirmulgerry, Secunderabad-500015, Telangana India.
The Company is pleased to provide its members the facility to exercise their right to vote by electronic means ("remote e-voting"), as provided by Central Depository Services Limited("CDSL"), on all resolutions as set out in the Notice of the 41st AGM.
All the Members are hereby informed the following:
a) Date and time of commencement of remote e-voting: September 24, 2024 at 9.00 A.M. b) Date and time of end of remote e-voting: September 26, 2024 at 5.00 P.M. c) The Remote E-Voting Module shall be disabled by CDSL after the aforesaid date and Time for voting and the remote E-Voting shall not be allowed beyond the specified period. d) Cut-off / Record date for determining the eligibility to vote: September 20, 2024. Any person, who acquires shares of the Company and becomes the member of the Company after sending of Notice of AGM and holding shares as on the cut-off /record date may obtain the log in ID and password by sending a request @ rta@cilsecurities.com. However, if a person is already registered with CDSL for E-Voting then existing user id and password can be used for casting vote. e) Facility for Venue Voting i.e. e-voting during the AGM is also made available at the AGM. Members attending the meeting, who have not already cast their vote by remote e-voting, shall be able to exercise their right at/during the AGM. f) Members who have cast their vote by remote e-voting may also attend the venue meeting, but shall not be allowed to vote again at the AGM. g) Notice of 41st AGM is available on the Company's website www.hypersoftindia.com. h) The Register of Members and Share Transfer Books of the Company in respect of Equity Shares will remain closed from 23rd September, 2024 to 27th September, 2024 both the days inclusive. In case you have any queries or issues regarding e-voting, you may refer the Frequently Asked Questions ("FAQs") and e-voting manual available at www.evotingindia.com under help section or write an email to helpdesk.evoting@cdslindia.com The Annual Report of the Company for the FY ended 31.03.2024 is placed on the website of the Company, CDSL and on BSE Ltd. i.e www.hypersoftindia.com/ www.https://www.evotingindia.com/ and https://www.bseindia.com/ respectively. h) the notice of AGM and Annual Report for the Financial year 2023-2024 shall be sent through electronic mode to all the members whose email address are registered with the Company/depository participant(s). Accordingly shareholders who have not yet registered or updated their email addresses are requested to register their email address on : M/s. CIL Securities Ltd on or with their depository participant or send their consent at accounts@hypersoftindia.com along with their folio no./DP ID client ID and valid e-mail address for registration.
For and on behalf of
Hypersoft Technologies Limited
Sd/-
Feroz Russi Bhote
Managing Director
Place : Secunderabad
Date : 02.09.2024

